విశాలాంధ్ర కృష్ణా జిల్లా

జాతీయస్థాయి కరాటేలో విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర-గుడివాడ : ఇటీవల కేరళలో జరిగిన 2వ జాతీయస్థాయి కేరళ కరాటే చాంపియన్ షిప్‌లో గుడివాడ డా॥కె.కె ఆర్ గౌతమ్ హైస్కూలు విద్యార్థి జి.జశ్వంత్ కుమితే విభాగంలో తృతీయ స్థానం సాధించినట్లు శుక్రవారం గౌతమ్ హైస్కూలు ప్రిన్సిపల్స్ సత్యరామ్, లక్ష్మీప్రసాద్, జ్యోతి, జబ్రీనాలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థి జశ్వంత్‌ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో కోచ్ ఎస్.వెంకటేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

'ఆరోగ్య సురక్ష'ను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-బంటుమిల్లి :- ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని గ్రామాల్లోని ప్రజలందరు సద్వినియోగం చేసుకుని ఉచిత కార్పొరేట్ వైద్యాన్ని పొందాలని బంటుమిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వి కె పవన్‌కుమార్ అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని ముంజులూరు గ్రామంలో డాక్టర్ పవన్‌కుమార్ సమక్షంలో వైద్యసిబ్బంది ఇంటింట ఆరోగ్య సర్వేను ప్రారంభించారు. తొలుత సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గురించి అవగహన కల్పించారు. ఈ నెల 30 తేదిన ముంజులూరు లోని ప్రభుత్వ పాఠశాలనందు ఏర్పాటు చేసే జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిభిరంలో పాల్గొని ఆరోగ్య సమస్యల పరిష్కారాన్ని పొందాలని ప్రతి ఇంటి వద్ద వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కూనపురెడ్డి విజయలక్ష్మి, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ కూనపురెడ్డి శ్రీనివాసరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బార్లపూడి చెరువులో పడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలోని బార్లపూడి దళితవాడకు వెళ్తున్న 44 సంవత్సరాలు వ్యక్తిప్రమాదవశాత్తు రోడ్డు పక్కనే ఎడమవైపు గల చెరువులోని నీళ్లలోపడి మృతి చెందిన ఉదంతంతెలిసింది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కూచిపూడి గ్రామశివారు ధర్మాపురానికి చెందిన నలిగిరి కోటయ్య (44) శుక్రవారం ఉదయం బార్లపూడి దళితవాడకు వెళ్తున్నాడు. ఆ సమయంలో రోడ్డు పక్కనే ఎడమవైపు గల చెరువులోకి ప్రమాదవశాత్తుపడి మృతి చెందాడు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదును నమోదు చేసుకున్న కూచిపూడి ఎస్సై డి సందీప్ సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లి విచారణ నిర్వహించిదర్యాప్తు చేపట్టారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కోటయ్యకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

ప్రజా ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ : ఎంపీడీవో సునీత

విశాలాంధ్ర-పెనమలూరు : ప్రజా ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ప్రజలందరికీ ఆరోగ్య సంరక్షణ దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తలపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం విజయవంతం చేయాలని పెనమలూరు మండల పరిషత్ అధికారిని సునీత శర్మ తెలిపారు. శుక్రవారం మండలంలోని 6 గ్రామపంచాయతీ పరిధిలోని 11 సచివాలయాల సచివాలయ ఉద్యోగులకు అవగాహన సదస్సులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గంగూరు మరియు పెదపులిపాక గ్రామాల్లో నిర్వహించిన సదస్సు లో మండల పరిషత్ అధికారిని సునీత శర్మ మాట్లాడుతూ ఈనెల 30వ తేదీ నుండి మండలంలోని పెనమలూరు మినహా 10 సచివాలయాల్లో ఈ వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో లోయ శివ శంకర్ రావు, ఈవోపీఆర్డి శ్రీనివాసరావు. గంగూరు కార్యదర్శి సుబ్బారావు, పెదపులిపాక గ్రామపంచాయతీ కార్యదర్శి పద్మావతి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేద వర్గాలకు 'వరం'

విశాలాంధ్ర-కూచిపూడి : రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన"జగనన్న ఆరోగ్య సురక్ష"పేద వర్గాలకు వరమేనని ఎంపీపీ కొండేటి ఇందిర పేర్కొన్నారు. మొవ్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం దీనికి సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మానస పుత్రిక అయిన ఆరోగ్యశ్రీతో పేద వర్గాలకు చేయూతనిస్తే ఆయన కుమారుడైన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఒక అడుగు ముందుకేసి వైయస్సార్ డాక్టర్ క్యాన్సెప్టు ద్వారా పేద వర్గాలకు వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చారన్నారు. మొవ్వపీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ ఎం వేదరాజ్అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎండిఓ జి సుధా ప్రవీణ్, గ్రామ సర్పంచ్ తూము పూర్ణచంద్రరావు, కూచిపూడి సర్పంచ్ భర్త కొండవీటి అమర బాలేశ్వరరావు, కూచిపూడి రోటరీ క్లబ్ అధ్యక్షుడిగాను ఆరోగ్య కార్యకర్త కె రామాంజనేయులు, మండల సచివాలయ కన్వీనర్ సమ్మెట ఆంజనేయులు (ఎంపీటీసీ), పి హెచ్ ఎన్. డి శ్రీలక్ష్మి, సూపర్వైజర్ బి విజయ కుమార్,

ఎస్సీ వర్గీకరణలో రాజకీయ పార్టీలు మౌనం వీడాలి : కొక్కిలిగడ్డ నవీన్

విశాలాంధ్ర-చల్లపల్లి : ప్రత్యేక పార్లమెంటు సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపు మేరకు అవనిగడ్డ నియోజకవర్గం చల్లపల్లిలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకులు కొక్కిలిగడ్డ నవీన్ ఆధ్వర్యంలో రిలే దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎస్సీ వర్గీకరణ మద్దతునిచ్చే పార్టీలతోనే ఎంఆర్‌పిఎస్, ఎంపిఎస్ ప్రయాణం ఉంటుందని, వర్గీకరణలో మౌనం వహించే పార్టీల ఓటమే లక్ష్యంగా తమ ప్రయాణం ఉంటుందన్న విషయం ప్రతీ రాజకీయా పార్టీ గుర్తించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణ జిల్లా ఇంచార్జ్ కోట దానియేలు ఎంఆర్‌పిఎస్ అవనిగడ్డ అధ్యక్షులు కొక్కిలిగడ్డ సువర్ణ రాజు, ఎంపిఎస్ కో కన్వీనర్ కొడాలి ఏలీయా, చల్లపల్లి మండల అధ్యక్షులు కొల్లూరి సురేంద్ర పాల్గొన్నారు.

రూ.550 కోట్లతో విద్యుర్థులకు సౌకర్యంగా

మచిలీపట్నం వైద్యకళాశాల

విశాలాంధ్ర-మచిలీపట్నం : నూతన జిల్లాగా కృష్ణాజిల్లా ఆవిర్భావం తర్వాత మచిలీపట్నం పోర్టు నిర్మాణం, ప్రభుత్వ వైద్య కళాశాల స్థాపన ఈ రెండింటి కారణంగా జిల్లాకు ఆర్థిక అభివృద్ధి, ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయం అందించడం ద్వారా కృష్ణాజిల్లాకు ఒక చురుకైన కదలిక మొదలైందని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు విశ్లేషించారు. కృష్ణాజిల్లా ముఖ్య కేంద్రమైన మచిలీపట్నం కరగ్రహారంకు వెళ్లే దారిలో రూ.550 కోట్లతో నూతనంగా నిర్మించిన మచిలీపట్నం ప్రభుత్వ వైద్య కళాశాలను విజయనగరం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్చువల్ విధానం ద్వారా ప్రారంభిస్తున్న సందర్భంలో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో సంభాషించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మచిలీపట్నం ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటుతో 40 కిలోమీటర్ల వ్యాసార్థం లో నివసిస్తున్న ప్రజలకు ఒక ఆధునిక వైద్య సదుపాయం ఏర్పడినట్లు తెలిపారు. ఈ వైద్యకళాశాల నిర్ణీత సమయానికి నిర్మాణం ఎంతో పటిష్టంగా ఆధునికంగా సౌకర్యవంతంగా మెడికల్ విద్యార్థుల కోసం నిర్మించబడిందన్నారు. వసతి గృహాలు, వివిధ ప్రయోగశాలలు, తరగతి గదులను ఎంతో సుందరంగా తీర్చిదిద్దినట్లు చెప్పారు. ఇటువంటి చక్కని వైద్య కళాశాలలో తమకు సీటు లభించడం పట్ల మెడికల్ విద్యార్థిని విద్యార్థులు ఎంతో సంతోషాన్ని సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ వైద్య కళాశాల ప్రారంభోత్సవంతో యావత్ కృష్ణా జిల్లా చరిత్రలో ఒక చారిత్రాత్మక ఘట్టంలో సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. రాజబాబు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి ఆర్కె రోజా, మాజీ మంత్రివర్యులు మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య (నాని), రాష్ట్ర అగ్రి మిషన్ వైస్ చైర్మన్ ఎం వి. నాగిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పల హారిక, జిల్లా కలెక్టర్ పి. రాజా బాబు,అవినిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్, పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్, మచిలీపట్నం నగరపాలక సంస్థ మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్లు మాడపాటి విజయలక్ష్మి, శీలం భారతి, పూర్వపు మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, పూర్వపు డిప్యూటీ మేయర్లు లంకా సూరిబాబు,తంటిపూడి కవిత నోబుల్, వైద్య కళాశాల పరిధిలోని 11వ డివిజన్ కార్పొరేటర్ గూడవల్లి నాగరాజు, మచిలీపట్నం మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ సలార్ దాదా, వైయస్సార్‌సీపి యూత్ జోనల్ ఇంచార్జ్ పేర్ని కృష్ణమూర్తి (కిట్టు),వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయ్ కుమారి, వైస్ ప్రిన్సిపల్ (అడ్మిన్) డాక్టర్ ఆశాలత, వైస్ ప్రిన్సిపాల్ (అకాడమిక్) డాక్టర్ స్వర్ణలత, డిఆర్‌ఓ వెంకటరమణ, డి ఎం హెచ్ ఓ డాక్టర్ గీతాబాయి, ఫార్మకాలజీ అసోసియేటెడ్ ప్రొఫెసర్, బాయ్స్ హాస్టల్ వార్డెన్ డాక్టర్ నవీన్, మచిలీపట్నం తహసిల్దార్ శ్రీవిద్య,మేఘా ఇంజనీరింగ్ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ కె. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బిడ్డకు మంచి ఆరోగ్యమే తల్లికి మహాభాగ్యం : సముద్రవేణి

విశాలాంధ్ర-బంటుమిల్లి :- గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారాన్ని తీసుకుని బిడ్డకు మంచి ఆరోగ్యాన్ని అందించడం మాహాభాగ్యమని బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ అధికారిణి ఎం సముద్రవేణి అన్నారు. పోషకాహార వారోత్సవాల సందర్భంగా చోరంపూడి గ్రామ పరిదిలోని గర్భిణీలు, బాలింతలకు పోషకాహార విలువలపై అవగహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖాధికారిణి ఎం సముద్రవేణి మాట్లాడుతూ తల్లి పాలు బిడ్డకు అమృతంతో సమానమన్నారు. బిడ్డలకు పాలు ఇవ్వడం తల్లి బిడ్డకు ఇద్దరికి ఎంతో శ్రేయస్కరమని అన్నారు. తల్లిపాలలో ఉండే పోషకాలు బిడ్డ ఎదుగుదలకు దోహదం చేస్తాయన్నారు. తల్లిపాలు బిడ్డకు సంపూర్ణ రక్షణనిస్తుందన్నారు. తల్లీబిడ్డల సంపూర్ణ ఆరోగ్యంకోసం ప్రభుత్వం స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రాల పరిధిలో ఉన్న గర్భిణీలు, బాలింతలకు సంపూర్ణారోగ్యంతో కూడిన వైఎస్సార్ సంపూర్ణ పోషణ టేక్ హోం రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి పంపిణీ కూడా చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీయస్ సూపర్వైజర్ రేవు నాగలక్ష్మి, ఎంపిటిసి టి లక్ష్మి, వైద్యసిబ్బంది కె ఇందిరా, అంగన్వాడి కార్యకర్తలు ఎం జ్యోతికుమారి, దేవి వరలక్ష్మి, వి పుష్ప తులసి, బి బేబీకుమారి, ఆశావర్కర్లు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

మండపాలకు అనుమతి తప్పనిసరి : సీఐ రవికుమార్

విశాలాంధ్ర-ఘంటసాల : వినాయక చవితి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసుకునే వినాయక పందిళ్ళు, మండపాలకు ఉత్సవ నిర్వాహకులు సంబంధిత పోలీస్ స్టేషన్లో ముందస్తు పోలీసు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని చల్లపల్లి సీఐ బీబీ రవి కుమార్ అన్నారు. కృష్ణా జిల్లా ఎస్పీ పి.జాషువా ఉత్తర్వుల మేరకు అవనిగడ్డ డిఎస్పీ మురళీధర్ పర్యవేక్షణలో వినాయక చవితి ఉత్సవాల నిర్వహణ పై మండల ప్రజలతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా అర్జీదారుడు మరియు కార్యనిర్వాహకులే బాధ్యత వహించవలసి ఉంటుంది. ఈ సమావేశంలో ఎస్సై కుడిపూడి శ్రీనివాసు, పోలీసు సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, విగ్రహ కమిటీ సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

వైద్య సేవలు వినియోగించుకోండి: ఎంపీపీ సురేష్

విశాలాంధ్ర-పెదపారుపూడి : రాష్ట్ర ప్రభుత్వం అందించే వైద్య సేవలు ప్రతి ఒక్కరూ సద్వినియోగించుకోవాలని ఎంపీపీ గోగం సురేష్ అన్నారు. మండలంలోని వెంట్రప్రగడ సచివాలయ ప్రాంగణంలో జగనన్న ఆరోగ్య సురక్ష పథకం సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సురేష్ మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యం పై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రాబోయే రోజులలో మరింతగా వైద్య సేవలు అందించడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కృష్ణా జిల్లాలో ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రారంభించారని అన్నారు. ఈ సమావేశానికి వెంట్రప్రగడ పిహెచ్సి వైద్యులు డాక్టర్ సందీప్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పామర్రు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చీకుర్తి వరప్రసాద్, తహసిల్దార్ వరికూటి నాగభూషణం, మండల ఈ ఓ పి ఆర్ డి వంగ శ్రీనివాస్, సర్పంచ్ అప్పికట్ల ఆశాజ్యోతి, పంచాయతీ కార్యదర్శి సాగర్ రాణి, వీఆర్వో అజయ్ కుమార్, ఎంపీటీసీ సభ్యులు జాజుల శ్రీనివాసరావు, చదలవాడ పద్మ, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రం నుండి సైకోను పంపండి

విశాలాంధ్ర-గన్నవరం: రాష్టం నుండి సైకోను తరిమి కోటండి అని నందమూరి రామకృష్ణ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా గన్నవారం నియోజకవర్గ టీడీపీ బాపులపాడు మండల పార్టీ రిలే నిరాహారదీక్ష 3వ రోజు దీక్షకు సీపీఐ, జనసేన పార్టీ సంఘీభావం తెలిపారు. నందమూరి రామకృష్ణ రాజమండ్రి వెళుతూ గన్నవరం దీక్ష శిబిరం విచ్చేసి సంఘీభావం తెలిపి ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్టంలో అరాచక పాలన నడుస్తోందని అన్నారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు ఐక్యంగా ఎదురుకోవలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాస్తి వెంకటేశ్వరరావు, దొంతు చిన్న, యార్లగడ్డ సతీష్, పడమట రంగారావు, అరుమల్ల వెంకట కృష్ణ రెడ్డి బాపులపాడు టిడిపి నాయకులు పుట్ట సురేష్, చిరుమముళ్ల సూర్యం, తదితరులు పాల్గొన్నారు.

జగన్‌కు ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు : రావి

విశాలాంధ్ర-గుడివాడ : నారా చంద్రబాబు అక్రమ అరెస్ట్ నిరసనగా మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో 3వ రిలే నిరహరదీక్షలు కొనసాగుతున్నాయి. స్థానిక టిడిపి కార్యాలయంలో గుడ్లవల్లేరు శుక్రవారం మండల నాయకులు రిలే నిరాహరదీక్షలు చేస్తున్న వారికి మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు పూలమాలలు వేసి దీక్షలు ప్రారంభించారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును ఆక్రమంగా అరెస్టు చేసినందుకు దేశవ్యాప్తంగా జగన్‌ను విమర్శిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా నాయకురాలు సాయిన పుష్పవతి, టిడిపి పట్టణ, రూరల్, నందివాడ మండల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, దానేటి సన్యాసిరావు, తెలుగురైతు అధ్యక్షులు గోపు సత్యనారయన, సర్పంచ్ కాకర్ల సురేష్, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు గోవాడ శివా, నాయకులు జగం మోహనరావు, యర్లగడ్డ సుధారాణి, తదితరులు పాల్గొన్నారు.

3వ రోజు కొనసాగుతున్న రిలే నిరహార దీక్షలు

టిడిపి నాయకుడు వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో శుక్రవారం స్వగృహం వద్ద 3వ రోజు రిలే నిరహర దీక్షలను చేశారు. ఈ దీక్షలో జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, కోదమల గంగాధర్, వేమూరి త్రినాధ్, తదితరులు పాల్గొన్నారు.

అవనిగడ్డలో మహిళా ప్రజాప్రతినిధులు, నేతల దీక్ష

విశాలాంధ్ర-అవనిగడ్డ : టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై అక్రమంగా కేసులు పెట్టి, అరెస్టు చేయటాన్ని నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. అవనిగడ్డలో మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ నేతృత్వంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షల్లో శుక్రవారం టీడీపీ మహిళా ప్రజాప్రతినిధులు, మహిళా నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మహిళలు పెద్ద ఎత్తున నిరాహార దీక్షలో పాల్గొనగా శుక్రవారం నిరాహార దీక్షలో మండలి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. బుద్ధప్రసాద్ సతీమణి విజయలక్ష్మి, కోడలు సాయి సుప్రియలు దీక్షలో పాల్గొన్నారు. దార్శనిక నాయకునికి మద్దతుగా వయోభేదం లేకుండా వృద్ధులు సైతం దీక్షకు తరలివచ్చి సంఘీభావం తెలిపారు.

పెదపారుపూడిలో రిలే నిరాహార దీక్ష

విశాలాంధ్ర-పెదపారుపూడి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా శనివారం ఉదయం గం10:00 లనుండి సాయంత్రం గం 5:00ల వరకు పెదపారుపూడి చెరువుగట్టు సెంటర్లో రిలే నిరాహార దీక్ష జరుగుతున్నందున మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు జయప్రదం చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబులు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.

కక్ష సాధింపుతోనే చంద్రబాబు అరెస్ట్

విశాలాంధ్ర-పమిడిముక్కల: దేశవ్యాప్తంగా స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాల్లో యువతకు ఉద్యోగా ఉపాధి ఆవకాశాలు జరిగితే అది అంతా బూటకమని మా నాయకుడు చంద్రబాబు పై బురద జల్లేందుకు రాజకీయ కుట్ర తో అరెస్ట్ చేయించిన జగన్ రెడ్డి అరాచక పాలన అంతమొందించాలని పామర్రు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వర్ల కుమార రాజా పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రము వీరంకిలాకు లో చంద్రబాబు నాయుడు అరెస్ట్ కి నిరసనగా రిలే నిరాహారదీక్ష చేపట్టి, అరెస్ట్ ను ఖండిస్తున్నామని అన్నారు. పామర్రు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్ మాట్లాడుతూ మా నాయకుడు పవన్ కళ్యాణ్ ఆదేశాలు శిరసావహిస్తామని రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పరిపాలన అంత్యదశకు చేరిందని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్ట్ హేయమైన చర్యని విమర్శించారు. మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు రాజులపాటి శ్రీనివాస రావు కార్యదర్శి బాబ్జీ తెదేపా సీనియర్ నాయకులు జక్కా శ్రీనివాసరావు, యం.వి.సుబ్బయ్య, యల్.బాబురావు, కుమ్మరిరామారావు, కందిమళ్ళ సుబ్రహ్మణ్యం, నాదెండ్ల సుబ్రహ్మణ్యం, డి.శంకరరావు తదితరులు దీక్షలో పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు రూ.50 వేల ఆర్థిక సాయం

విశాలాంధ్ర-ఘంటసాల: శ్రీకాకుళం గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు నిక్కు సుబ్రమణ్యం కాలిశెట్టి సత్యనారాయ ణలు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టు ఇటీవల మృతిచెందగా.. వారి కుటుంబాలకు గ్రామ పార్టీ అధ్యక్షులు దాసం రామకృష్ణ ఆధ్వర్యంలో వారి కుటుంబాలకు రూ.50 వేలు ఆర్థిక సాయాన్ని గురువారం తెలుగుదేశం పార్టీ నాయకులు అంద జేశారు. మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు, తెలుగుదేశం పార్టీ నేతలు పరచూరి సుభాష్ చంద్రబోస్, అట్లూరి అప్పారావు, దాసం రామకృష్ణ, అత్కూరి నాగరాజు, రాష్ట్ర తెలుగు యువత నాయకులు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), చంద్ర మౌళి గారి అబ్బాయి బాబు, సహకారంతో మృతుల కుటుంబాలకు రూ.50 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు నిత్యావసరాలు పంపిణీ

విశాలాంధ్ర-చల్లపల్లి : సమాజం పట్ల బాధ్యతతో పురిటిగడ్డ ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ స్వచ్ఛంధ సంస్థ ద్వారా సంస్థ డైరెక్టర్ డా.వేములపల్లి సురేష్ అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమని చల్లపల్లి తహశీల్దార్ కె.గోపాలకృష్ణ అన్నారు. చల్లపల్లి మండలం పురిటిగడ్డ ఐవీఎం ఆధ్వర్యంలో స్థానిక కోమలా నగర్, నారాయణ రావు నగర్ ప్రాంతాల్లో నివసిస్తున్న నిరుపేదలు..చిత్తుకాగితాలు ఏరుకుని జీవించే వారికి 70 మందికి నిత్యావసర సరుకుల పంపిణీ శుక్రవారం మధ్యాహ్నం జరిగింది. ముఖ్య అతిధిగా పాల్గొన్న తహశీల్దార్ గోపాలకృష్ణ, ఐవీఎం సురేష్ తో కలిసి పేదలకు సరుకులను అందచేశారు. ప్రతినెలా ఐవీఎం సహాయం అందించటం పట్ల పేదలు ఐవీఎం సంస్థకు, డైరెక్టర్ సురేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

IN THE COURT OF THE 5TH ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA
O.S. No.2236/2022
BETWEEN:
1. VANKADARA JAGAN MOHAN
2. ANNE VIJAYA PRASAD
- PLAINTIFFS 1 & 2
AND
SINGAMPALLI RAMA DEVI
- DEFENDANT
Defendent:
SINGAMPALLI RAMA DEVI,
D/o Not Known, Hindu, Aged about 55 years, R/o # 170/A, Near Ramalayam, Chodavarm Village, Krishna Dist
Please take notice that in the above Plaintiff filed a suit against you, the same was posted for your appearance on **03-10-2023.** If, you fail to appear in the above matter before the above said Hon'ble Court at **10-30 A.M.** either in person or through your advocate. The suit will be decided in your absence and set-exparte.
(by order of the Hon'ble V Additional Junior Civil Judge at Vijayawada)
Date of Hearing: 03-10-2023
P. PAVAN KUMAR,
R.TRINATH BABU, Advocates,
Vijayawawada-2
Mobile: 98492 74629

IN THE COURT OF THE 5TH ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA
I.A. No.579/2022, O.S. No.2236/2022
BETWEEN:
1. VANKADARA JAGAN MOHAN
2. ANNE VIJAYA PRASAD
- PETITIONERS/PLAINTIFFS 1 & 2
AND
SINGAMPALLI RAMA DEVI
- RESPONDENT/DEFENDANT
Respondent/Defendant:
SINGAMPALLI RAMA DEVI,
D/o Not Known, Hindu, Aged about 55 years, R/o # 170/A, Near Ramalayam, Chodavarm Village, Krishna Dist
Please take notice that in the above Petitioner filed a I.A. against you, the same was posted for your appearance on **03-10-2023.** If, you fail to appear in the above matter before the above said Hon'ble Court at **10-30 A.M.** either in person or through your advocate. The I.A. will be decided in your absence and set-exparte.
(by order of the Hon'ble V Additional Junior Civil Judge at Vijayawada)
Date of Hearing: 03-10-2023
P. PAVAN KUMAR,
R.TRINATH BABU, Advocates,
Vijayawawada-2
Mobile: 98492 74629

న్యాయం కోసం వాదనలు : మంత్రి జోగి

విశాలాంధ్ర-నందిగామ: న్యాయం కోసం న్యాయవాదులు నిరంతరం వాదనలో వినిపించాలని చట్టాలను చదువుకొని విజ్ఞానం పెంచుకొని న్యాయం కోసం పోరాడుతున్న వారికి నిరంతరం న్యాయం చేయాలని రాష్ట్ర మంత్రి జోగి రమేష్ కోరారు. శుక్రవారం మంత్రివర్యులు జోగి రమేష్ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు తో కలిసి నందిగామ పట్టణంలోని న్యాయవాదులు అద్దంకి మని బాబు, షేక్ సైదా కార్యాలయాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బండి మల్లికార్జునరావు దళిత, ముస్లిం చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు దుబాయ్ కరీం, వైసిపి నాయకులు పరిటాల రాము, నగిరి కంటి విశ్వేశ్వరరావు, అబ్దుల్ హలీం, యాకూబ్ ఆలీ, తోటకూర ఆదినారాయణ సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

జగన్‌ను ప్రజలు క్షమించరు

కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొనకళ్ల

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు చేపట్టిన రిలే నిరాహార దీక్షలో భాగంగా జగ్గయ్యపేట నియోజకవర్గం ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఏర్పాటు చేసిన నిరాహార దీక్షలో జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మండలంలో వివిధ గ్రామాల తెలుగు యువత నాయకులు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్ష శిబిరాన్ని కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, బందరు మాజీ ఎంపీ కొనకల్ల నారాయణరావు స్థానిక తెదేపా నేతలతో కలిసి సందర్శించి దీక్షలో కూర్చున్న తెలుగుయువత నాయకులకు కండువాలు కప్పి దీక్షను ప్రారంభించి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ, పట్టణ, మండల, నియోజకవర్గ, జిల్లా రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

విశాలాంధ్ర-పెడన: పెడన పట్టణం 4 వ వార్డులో రూ.6 లక్షల నిధులతో చేపట్టిన వివిధ సీసీ రోడ్ల నిర్మాణ పనులను శుక్రవారం పెడన మున్సిపల్ చైర్పర్సన్ కటకం.నాగ కుమారి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ రహేతున్నిసా దంపతులు చైర్ పర్సన్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు మున్నా, వైయస్సార్సీపి యువజన నాయకులు కటకం నాగ కుమార్, మున్సిపల్ సిబ్బంది వార్డు ప్రజలు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని యలమర్రు, చినపారుపూడి గ్రామ సచివాలయాలల్లో సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి జే అంజనేయులు ఆధ్వర్యంలో ఆయా సచి వాలయ పరిధిలోని ప్రజలకు శుక్రవారం అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో యలమర్రు సర్పంచ్ కొల్లూరి అనూష, చినపారుపూడి సర్పంచ్ నాగుల్ల శ్రీనివాసరావు, ఫైర్ సిబ్బంది బి శ్రీనివాసరావు, జి శ్రీనివాసరావు, సచివాలయ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు తెలంగాణ సాయుధ పోరాట 75వ వారికోత్సవం జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ(తిరువూరు) : భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా ఊటుకూరు గ్రామంలో శనివారం నిర్వహించనున్న తెలంగాణ రైతు సాయిధ పోరాట 75వ వార్షికోత్సవాన్ని జయప్రదం చేయాలని ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తుమ్మ కృష్ణయ్య శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. నిజాం నిరంకుశ పాలన అంతం కోసం, దున్నేవాడికే భూమి కావాలని, వెట్టి చాకిరి, కట్టు బానిసత్వం రద్దు కోసం, రజాకర్ల, పోలీసులు, భూస్వామ్య గుండాలు సాగించిన అమానుష కిరాతకాలకు వ్యతిరేకంగా, స్త్రీల, మాన, ప్రాణత్యాగాల రక్షణ కొరకు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) వీరోచిత వీర తెలంగాణ సాయుధ పోరాటం జరిపిందని పేర్కొన్నారు. అయ్యా నీ బాంచన్ అన్నోళ్లే బంధుకలుపట్టి , కాళ్లు మొక్కుతా అన్నోళ్లే కారంపొడులతో పాటు ,బరిసెలు, గొడ్డలి ఆయుధాలుగా ధరించి రజాకర్లను, పెత్తందారులను తరిమికొట్టడం, ప్రజా ఉద్యమాలతో కమ్యూనిస్టు పార్టీ చరిత్ర సృష్టించిందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4500 మంది కమ్యూనిస్టుల ప్రాణత్యాగాల ద్వారా తెలంగాణ ప్రాంతం విముక్తి లభించింది అన్నారు. పేద ప్రజలకు 10 లక్షల ఎకరాలను భూమిని పంచి, మూడువేల గ్రామాలకు విముక్తి చేసింది కమ్యూనిస్టులేనని తెలిపారు. ఒక మహిళగా చాకలి ఐలమ్మ దొర్లకు ఎదురు తిరిగిందని గుర్తు చేశారు. అలాగే ఎన్టీఆర్ జిల్లా ఊటుకూరు గ్రామం నుంచి రామిశెట్టి కృష్ణయ్య తెలంగాణ సాయుధ పోరాటంలో దళ కమాండర్గా పనిచేశారని తెలిపారు. 16వ తేదీన ఊటుకూరు గ్రామంలో జరిగే ఈ సభలో ముఖ్య అతిథులుగా సీపీఐ జాతీయ పార్టీ నాయకురాలు అక్కినేని వనజ, రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, ఎన్టీఆర్ జిల్లా సీపీఐ కార్యదర్శి సీహెచ్ కోటేశ్వరరావు పాల్గొంటారని పేర్కొన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 75వ వారోత్సవాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష'ని విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలోకి తీసుకువెళ్ళాలని నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పిలుపునిచ్చారు. 46వ డివిజన్ లంబాడి పేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఎమ్మెల్యే వీ.శ్రీనివాసరావు, నగర మేయర్ ఆర్.భాగ్యలక్ష్మి, నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపెయిన్ ప్రారంభించారు. అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష పోస్టర్‌ను ఆవిష్కరించారు. సర్కిల్-3 పరిధిలో తూర్పు నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ దేవినేని అవినాష్, సబ్ కలెక్టర్ అతిథి సింగ్, నగర డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, అడిషనల్ కమిషనర్ శకుంతల, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా.పీ.రత్నావళి, జోనల్ కమిషనర్-3 కృష్ణ, సచివాలయ పరిపాలనా కార్యదర్శులు, ఆరోగ్య కార్యదర్శులు, వాలంటీర్లతో కలిసి జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపెయిన్ ప్రారంభించారు.

రాజ్యాంగ హక్కుల్ని కాలరాస్తున్న జగన్ ప్రభుత్వం

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): రాష్ట్రంలో రాజ్యాంగ హక్కులని జగన్ ప్రభుత్వం కాలరాస్తోందని, అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాధితులతో శంఖారావ దీక్షకు 26 జిల్లాల నుండి తరలివస్తున్న వారిని ముందస్తుగా ఇంటి వద్దనే గృహనిర్బంధం చేయటం, రైల్వేస్టేషన్, బస్‌స్టేషన్ వద్ద బాధితులను అరెస్టులు చేయటం, గర్హనీయమని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అన్నారు. కొత్తపేట గృహనిర్బంధంలో ఉన్న కోటేశ్వరావు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి విజ్ఞాపన చేసుకునేందుకు జింఖానా గ్రౌండ్‌ని అనుమతించాలని విజయవాడ నగరపాలక సంస్థ అధికారికి ముందుగా అనుమతి కోరగా 15 రోజులు గడుస్తున్నా అనుమతించకపోవడం ప్రజాస్వామ్య హక్కుల్ని కాలరాయటమని అన్నారు. ప్రజాస్వామ్యవాదులంతా బాధితులకి అండగా నిలవాలన్నారు. సీపీఐ రాష్ట్ర నాయకులు ముప్పాళ్ల నాగేశ్వరరావు 9 సంవత్సరాలుగా అగ్రిగోల్డ్ బాధితులకు గౌరవ అధ్యక్షులుగా అండగా ఉంటూ శంఖరావ దీక్షకు పిలుపునివ్వగా.. విజయవాడ నగరంలోని సీపీఐ ముఖ్య నాయకులు ముందుగా గృహనిర్బంధం చేసి అరెస్టులు చేయటం సీపీఐ నగర సమితిగా ఖండిస్తున్నామని ఆయన అన్నారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

ప్రజలకు రక్షగా 'జగనన్న ఆరోగ్య రక్ష" : ఎమ్మెల్యే మొండితోక

విశాలాంధ్ర-వీరులపాడు : ప్రజల ఆరోగ్యమే ప్రథమ కర్తవ్యంగా వైసిపి పాలన సాగుతుందని నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్‌రావు అన్నారు. జగనన్న సురక్ష మాదిరిగానే "జగనన్న ఆరోగ్య రక్ష" రాష్ట్ర వ్యాప్త కార్యక్రమంలో భాగంగా వీరులపాడు మండలం అల్లూరు గ్రామంలో శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం అమలులో భాగంగా ప్రతి వ్యక్తి ఆరోగ్య సమస్యలు తెలుసుకోవతంతో పాటు, రక్తపోటు, మధుమేహం, గర్భిణీ స్త్రీలు, బాలింతలలో సమస్యలను, రక్తహీనత సమస్యలు ఉన్నవారిని గుర్తించడంతోపాటు డెంగ్యూ మలేరియా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ కోటేరు లక్ష్మి, జడ్పిటిసి సభ్యురాలు కీర్తి సౌజన్య,ప్రభుత్వ ఆరోగ్య సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నాగులూరులో గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండలం నాగులూరు గ్రామ సచివాలయం పరిధిలో గడచిన నాలుగేళ్ళలో సీఎం జగనన్న పాలన అభివృద్ధికి రూ. 10.45కోట్లు మంజూరు చేశారని, పేద ప్రజల సంక్షేమానికి రూ. 19.68కోట్లు చెల్లించినట్లు మైలవరం శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు. నాగులూరు గ్రామంలో డ్రెయినేజీ, సచివాలయం, ఆర్‌బీకే, వెల్‌నెస్ సెంటర్, సీమెంట్ రహదారులు, డ్రైనేజీలు, విద్యుత్ సబ్‌స్టేషన్, సాయన్నపాలెం-తాడిగూడెం రహదారి అభివృద్ధికి తదితర భవనాల అభివృద్ధికి రూ. 10.45కోట్లు మంజరు చేసినట్లు ఆయన తెలిపారు. పేదలకు ఇళ్ళ స్థలాలు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఇంకా అర్హులైన వారికి ఇళ్ళస్థలాలు ప్రక్క గృహాలు ఇస్తామన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం పూర్తికాగానే రూ. 20లక్షల నిధులతో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

తిరుపతమ్మను దర్శించుకున్న సాగర్ ప్రాజెక్టు అధికారులు

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : తిరుపతమ్మ అమ్మవారిని నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ చీఫ్ ఇంజనీర్ మంగేష్‌కుమార్, పులిచింతల ప్రాజెక్టు ఎస్ఈ దేశీయనాయక్, విజయపాల డైరీ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు శుక్రవారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వారికి ఆలయ ఛైర్మన్ ఇంజం చెన్నకేశవరావు, ఇన్‌స్పెక్టర్ జెఎస్‌వి ప్రసాద్, ఆలయ అర్చకులు వేద పండితులచే ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు ఇచ్చారు.

పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో నూతనంగా మంజూరైన 99 పింఛన్లు శుక్రవారం సర్పంచ్ వేల్పుల పద్మకుమారి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గతంలో పింఛన్ల కోసం ఇబ్బందులు పడ్డారని, జగనన్న పరిపాలనలో అవ్వా తాతలకు, దివ్యాంగులకు, వితంతువులకు దీర్ఘకాలిక వ్యాధుల రోగులకు జరిగిన మంచి ఏ ప్రభుత్వంలో జరగలేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాడిశ పాపారావు. పంచాయతీ కార్యదర్శి జి. శ్యాం కుమార్.వార్డు సభ్యులు గుజ్జర్లపూడి రాంబాయి ఇంటూరీ ప్రవీణ్. కె.వి.ఆర్ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తుల వెంకట నర్సు. సచివాలయ కన్వీనర్ పంద్రకోల శ్రీనివాసరావు.గుజ్జర్లపూడి ఉదయబాబు తదితరులు పాల్గొన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష' సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సబ్ కలెక్టర్ అదితి సింగ్ అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని స్థానిక క్రీస్తురాజుపురం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వద్ద సబ్ కలెక్టర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య స్థితిగతులను తెలుసుకొనేందుకు గ్రామీణ ప్రాంతాల్లో ఏఎన్ఎం, సీహెచ్ఓ, ఆశా, వాలంటీర్లు ముగ్గురు చొప్పున బృందాలుగా ఏర్పడి ఇంటింటికీ వెళ్లి సర్వే నిర్వహిస్తారన్నారు. 15 నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతుందని, జగనన్న ఆరోగ్య సురక్ష, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్యక్రమాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ కో-ఆర్డినేటర్ జే.సుమన్, సచివాలయ సిబ్బంది, ఆరోగ్యశ్రీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలిక వేధింపుల కేసులో నిందితులకు
2 సంవత్సరాల కఠిన కారాగారశిక్ష

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): బాలిక వేధింపుల కేసులో నిందితులకు రెండేళ్లు కఠిన కారాగారశిక్ష విధిస్తూ పోక్సో కోర్టు స్పెషల్ జడ్జీ డాక్టర్ ఎస్.రజని శుక్రవారం తీర్పును ఇచ్చారు. విజయవాడ టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిదిలోని పంజా సెంటర్‌కు చెందిన బాలిక 9వ తరగతి చదువుకుంటూ తన కుటుంబంతో కలిసి జీవిస్తుంది. 2017లో జూలై 28వతేదీన స్కూల్ వెళ్తున్న సమయంలో రాయల్ హోటల్ ప్రాంతానికి చెందిన ఆరీఫ్, నాగూర్ అనే వ్యక్తులు వేధింపులకు గురిచేశారు. ఈ బాధితురాల ఫిర్యాదు మేరకు టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేశారు. విచారణ అనంతరం నిందితులపై నేరం రుజువుకావడంతో నిందితులకు రెండేళ్ల జైలుశిక్ష, రూ.10వేలు జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు. బాలికకు రూ.50వేలు నష్టపరిహారం వచ్చే విధంగా చూడాలని డిస్ట్రిక్ లీగల్ సర్వీస్ అథారిటీని ఆదేశించారు.

జగన్ రాక్షస పాలన అంతమొందిద్దాం

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): రాష్ట్రంలో జగన్ రాక్షస పాలనను అంతమొందించాలని తెలుగుదేశం సీనియర్ నాయకులు కేసినేని శివనాథ్(చిన్ని) తెలిపారు. చంద్రబాబునాయుడి అరెస్ట్‌కు నిరసనగా పశ్చిమ నియోజకవర్గం బుద్ధ వెంకన్న కార్యాలయంలో టీడీపీ శ్రేణులు బాబుతో నేను' పేరిట చేపట్టిన 3 వ రోజు నిరాహార దీక్ష లో తెలుగుదేశం నాయకులు కేశినేని శివనాద్ నాగుల మీరా పాల్గొని చంద్రబాబునాయుడు అరెస్ట్‌ను తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు, గుర్రంకొండ, నాగోతి రామారావు, పేరబత్తుల రమణ, కొట్టేటి హనుమంతరావు, పోతినీడు లోకేష్, ప్రభుదాస్, పిల్ల అచ్యుతరావు, కట్టా సాంబయ్య, బీవర జోగేశ్వరరావు, శర్మ, శీను నాయక్ ,గంగాధర్, ధనాల శ్రీనివాసరావు,ఆదిత్య కిరణ్, తదితరులు పాల్గొన్నారు

నిరాహార దీక్షలకు సీపీఐ మద్దతు

విశాలాంధ్ర-నందిగామ: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ పట్టణంలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో నిర్వహిస్తున్న నిరాహార దీక్షలను శుక్రవారం సీపీఐ నేతలు సందర్శించి మద్దతు తెలిపారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి కొండూరి వెంకటసుబ్బారావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రాజేంద్రబాబు, సీపీఐ మండల కార్యదర్శి మన్నే హనుమంతరావు బృందం దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబునాయుడు అరెస్టు అన్యాయమని ఈ వయసులో జైలులో నిర్బంధించడం దారుణమని, ప్రజా సంఘాల నాయకుల గొంతులను ప్రస్తుత వైకాపా ప్రభుత్వం నొక్కటం ఎంతవరకు సమంజసం అన్నారు. రాజకీయాలను రాజకీయంగానే ఎదుర్కోవాలని పేర్కొన్నారు.

జగన్ కక్షపూరితంగానే చంద్రబాబును జైలు పాలు

విశాలాంధ్ర-కంచికచర్ల: ప్రపంచ దేశాలు గర్వించదగిన నేత నారా చంద్రబాబు నాయుడు ని కక్ష పూరి తంగానే జగన్మోహన్ రెడ్డి జైలు పాలు చేశాడని ఎన్టీఆర్ జిల్లా దేశం పార్టీ అధ్యక్షుడు మాజీ మంత్రి నెట్టెం రఘురాం అన్నారు. నందిగామ రైతు పేట దేశం పార్టీ కార్యాలయం నందు బాబు గారికి తోడుగా ఒక నియంత పై పోరాటం కోసం మేము సైతం అంటూ చందర్లపాడు మండలం ఉస్తేపల్లి గ్రామస్తులు నిరాహార దీక్షలో పాల్గొన్నారు. వారికి నెట్టెం రఘురాం, మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తో కలిసి దండలు వేసి దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి వ్యవస్థలన్నింటినీ తన గుప్పెట్లో పెట్టుకుని ఒక నియంత పాలన చేస్తున్నాడని ఆరోపించారు. రాష్ట్రంలో అరాచక పాలన అంతమొందించడానికి జనసేన నేత పవన్ కళ్యాణ్ దేశం పార్టీ తో కలసి పొత్తు పెట్టుకోవడం శుభసూచకం అన్నారు.

చంద్రయాన్-3 విజయాన్ని వేడుక చేస్తున్న టెక్నో

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ప్రముఖ టెక్నాలజీ బ్రాండ్ టెక్నో, ఇప్పుడు టెక్నో స్పార్క్ 10 ప్రో మూన్ ఎక్స్‌ప్లోరర్ ఎడిషన్ ను విడుదల చేసింది. వీటికి ఈనెల7 నుండి ప్రీ-బుకింగ్ ప్రారంభం కాగా, సెప్టెంబర్ 15 నుంచి విక్రయాలకు అందుబాటులో ఉండనుంది. ఈ స్మార్ట్ ఫోన్ భారతదేశం యొక్క మూన్ మిషన్ చంద్రయాన్-3 నుండి ప్రేరణ పొందింది. దీనిని పర్యావరణ అనుకూల ఎకో సిలికాన్ లెదర్ తో తీర్చిదిద్దారు. చంద్రుని ఉపరితలాన్ని పోలి ఉండే కెమెరా మాడ్యూల్ తో పాటు దాని వినూత్న బ్లాక్ అండ్ వైట్ లెదర్ డిజైన్ ఈ స్మార్ట్ ఫోన్ రూపొందించబడి, చంద్రయాన్-3కి తగిన నివాళిగా నిలుస్తుంది.

డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌తో థమ్స్ అప్ ఫ్యాన్ పల్స్ ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): కోకా-కోలా కంపెనీ నుండి భారతదేశపు స్వదేశీ పానీయాల బ్రాండ్, డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌తో కలిసి వినూత్నమైన, లీనమయ్యే క్రికెట్ అనుభవాన్ని అందించే 'థమ్స్ అప్ ఫ్యాన్ పల్స్'ని ప్రారంభించింది. థమ్స్ అప్ ఫ్యాన్ పల్స్ క్రికెట్ పట్ల గల నిబద్ధత యొక్క కొత్త శకాన్ని పరిచయం చేస్తుంది. నిపుణుల అంతర్దృష్టులతో, అసమానమైన అభిమానుల భాగస్వామ్యంతో ప్రతి స్వరాన్ని విస్తరింపజేస్తు, ఉద్వేగభరితమైన చర్చలను ప్రోత్సహిస్తుంది. సౌరవ్ గంగూలీ, యువరాజ్ సింగ్, గౌతమ్ గంభీర్, వీరేంద్ర సెహ్వాగ్, దినేష్ కార్తీక్‌లతో సహా అగ్రశ్రేణి నిపుణులతో కూడిన ఈ సిరీస్, వాయిస్ ఆఫ్ క్రికెట్ హర్ష భోగ్లే ద్వారా హోస్ట్ చేయబడింది. డేటా, టెక్, సోషల్ లిజనింగ్‌ని ఏకీకృతం చేయడం ద్వారా, థమ్స్ అప్ అభిమానులు నిమగ్నమవటంలో విప్లవాత్మక మార్పులు చేస్తుంది.

అగ్రిగోల్డ్ బాధితులపై పోలీసుల ఉక్కుపాదం

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): అగ్రిగోల్డ్ బాధితులందరికి డిపాజిట్లు చెల్లించి బాధితులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల 15న విజయవాడ జింఖానా మైదానంలో చేపట్టిన శంఖారావం దీక్ష కార్యక్రమానికి పోలీసులు ఉక్కుపాదం మోపారు. దీక్షలో పాల్గొననివ్వకుండా పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. శంఖారావం దీక్షకు వెళ్లకుండా నాయకులను ఎక్కడికక్కడే గృహ నిర్బంధం చేశారు. అగ్రిగోల్డ్ ఏజెంట్లు, కస్టమర్లు కనిస్తే అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ప్రజాందోళనలను ప్రభుత్వం అడ్డుకోవడం దుర్మార్గపు చర్య అని ఏజెంట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు సీపీఐ అగ్రిగోల్డ్ పక్షాన పోరాడుతుందని హెచ్చరించారు. అక్రమ అరెస్టులకు, గృహ నిర్బంధాలకు భయపడే ప్రసక్తే లేదని పేర్కొన్నారు. విజయవాడ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో 15, సత్యానారాణపురంలో 49, గవర్నర్‌పేట 15 మంది, టూటౌన్ 2, తదితర పోలీస్ స్టేషన్‌లకు తరలించి అరెస్టు చేశారు.

ఘనంగా ఇంజినీర్ల దినోత్సవం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటలో శుక్రవారం ఇంజనీర్ల దినోత్సవాన్ని లయన్స్‌క్లబ్ నిర్వాహకులు నిర్వహించారు. స్థానిక లయన్స్‌క్లబ్ భవనంలో జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. స్థానిక ప్రముఖ ఇంజనీర్లు ఇ.విల్సన్‌బాబు, మేడా శ్రీనివాసరావులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, దేశాభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర, తద్వారా వచ్చిన వ్యవసాయ, సాంకేతిక విప్లవాలను వివరించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేమూరి శ్రీనివాసరావు, డా.ఎం.శ్రీనివాస్, జోన్ చైర్మన్ జగన్మోహనరెడ్డి, సీనియర్ సభ్యులు ఎన్‌టి.వెంకటేశ్వరరావు, పల్లిపాం లక్ష్మయ్య, టి.వెంకటరెడ్డి, ఎన్.సూరిరాజు, జయరాజు, జేటీ.రాజేంద్రప్రసాద్, డా.వీర్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

విత్తనాలతో కూడిన మట్టి వినాయకుడిని పూజిద్దాం

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగర కమిషనర్ స్వప్నల్ దినకర్ పుణకర్ ఆదేశాల మేరకు విత్తనాలతో కూడిన మట్టి వినాయకుని పూజించడమే కాకుండా వినాయకుని పందిళ్లలో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి పర్యావరణ అనుకూలమైన వస్తువులనే వాడాలని నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ కేవీ.సత్యవతి తెలిపారు. స్థానిక పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్‌లో వినాయకుని పందిళ్ళ ఏర్పాటుకు అనుమతులు నిమిత్తం దరఖాస్తు చేసుకోవడానికి వచ్చిన వారికి ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని పర్యావరణ హితం చేసే వస్తువులనే వాడాలని అడిషనల్ కమిషనర్ శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శుభప్రదమైన పండుగను నగర పాలక సంస్థతో కలిసి పర్యావరణ హితంగా జరుపుకోవాలని, ఈ పండుగలో ఉపయోగించే పూజా సామగ్రి అయిన పుష్పాలు, ఆకులు, పండ్లను నిరుపయోగం అనంతరం పారవేసే విధానాన్ని మార్చుకోవాలన్నారు. ఎక్కువ మొత్తంలో పుష్పాలు, ఆకులు, పండ్లను అందించేందుకు గ్రీన్‌వేవ్స్ ఫోన్ నెంబర్ 919676152910ను సంప్రదిస్తే వారు ఇంటి వద్దనే పూల వ్యర్థాలను సేకరిస్తారని వివరించారు. తొలత ఏఎంహెచ్‌వో బాబు శ్రీనివాస్, ఎస్ఎఫ్‌వో రాజ స్పెషల్ సెల్ బృదం ప్లకార్డ్స్ పంచి అవగాన కల్పించారు.

ఇంటింటి రక్ష... జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే ఎం.విష్ణువర్ధన్ తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నగరంలోని అజిత్ సింగ్‌నగర్ డా.వైఎస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద శుక్రవారం ఎమ్మెల్యే, జేసీ డా.పీ.సంపత్ కుమార్, డిప్యూటీ మేయర్ అవుతు శ్రీ శైలజారెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సమస్యలకు జగనన్న ఆరోగ్య సురక్ష వరం కానుందన్నారు. ఈ కార్యక్రమాన్ని నాలుగు దశలుగా నిర్వహించడం జరుగుతుందని మెదటి దశలో ఇంటింటి సర్వే, 2వ దశలో వైద్య బృందాల ఏర్పాట్లు, 3వ దశలో ఓరియంటేషన్ కార్యక్రమం, 4వ దశలో వైద్య శిభిరాలు నిర్వహిస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో డీఎం అండ్ హెచ్‌వో డా.ఎం.సుహాసిని, ఏఎన్ఎమ్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, NARENDRA MACHERLA (Old Name), S/o. Venkata Satyanarayana, R/o. D.No.20-1-7, Flat No.4012, Indira Enclave, Ayodhya Nagar, Vijayawada-520003, NTR District, Andhra Pradesh I have changed my name to NARENDRA MACHARLA (New Name), S/o. Venkata Satyanarayana Hence after my name is known as NARENDRA MACHARLA.

'జగన్ ప్రభుత్వానికి-బ్రిటీష్ వాళ్లకి తేడా ఏమీ లేదు'

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రాష్టానికి 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబును అరెస్ట్ చేసిన విధానం అనంతరం రాజమండ్రి జైల్‌లో ఆయనకు కనీస సౌకర్యాలు లేకుండా పెడుతున్న ఇబ్బందులు చూస్తుంటే జగన్ ప్రభుత్వానికి బ్రిటీష్ వాళ్లకి తేడా ఏమీ లేదని జై భీమ్ భారత్‌పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్ ఆరోపించారు. శుక్రవారం గాంధీనగర్ లోని వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆనాడు బ్రిటీష్ వాళ్లు భారతీయులను కాల్చి చంపారు నేడు జగన్ ప్రభుత్వం దళితులను, ప్రతిపక్ష పార్టీల నాయకులపై అక్రమ కేసులు పెట్టి వేదిస్తూ చంపుతున్నారన్నారు. యూనివర్సిటీలలో నోమినేటేడ్ కమిటీలను అపాయింట్ చేసిన నాటి నుండి అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న వైసీపీ ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తూనే ఉన్నా అన్నారు. పశువు కంటే హీనంగా పెదరెక్కలు విరిసి ట్రాలీ ఆటో లో సామాన్లు పడేసినట్లు డా. సుదాకర్‌ని విసిరేసి పిచ్చి మందులు ఇచ్చి పిచ్చెక్కించి చచ్చిపోయేవారకు హింసించి చంపారు. చంద్రబాబు ప్రాణాలకు కచ్చితంగా ముప్పు ఉంది. జైలులో ఆయనకు రక్షణ లేదనేది వాస్తవం టిడిపి నాయకుల, కార్యకర్తలు చంద్రబాబు ప్రాణాలను కాపాడుకోవాన్నారు.

'పీఎంఈజీపీ' సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : జిల్లాలోని నిరుద్యోగ యువత, యువ పారిశ్రామికవేత్తలు ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం సుధాకర్ శుక్రవారం తెలిపారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం అనేది క్రెడిట్-లింక్డ్ సబ్సిడీ ప్రోగ్రామని, సూక్ష్మ సంస్థల స్థాపన ద్వారా స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడం పీఎమ్ జీపీ ప్రాథమిక లక్ష్యమన్నారు. ఈ పథకం ద్వారా కొత్త యూనిట్లు స్థాపించేందుకు వ్యవస్థాపకుడు గరిష్ఠంగా 35శాతం వరకు సబ్సిడీని పొందవచ్చన్నారు. జనరల్ కేటగిరీ లబ్ధిదారులు గ్రామీణ ప్రాంతాల్లో ప్రాజెక్ట్ వ్యయంలో 25శాతం, పట్టణ ప్రాంతాల్లో 15 శాతం మార్జిన్ మనీ(ఎంఎం) సబ్సిడీని పొందవచ్చన్నారు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఒబీసీలు, మైనారిటీలు, మహిళలు మొదలైన ప్రత్యేక వర్గాలకు చెందిన లబ్ధిదారులకు, గ్రామీణ ప్రాంతాల్లో 35శాతం, పట్టణ ప్రాంతాల్లో 25శాతం వరకు మార్జిన్ మనీ సబ్సిడీ పొందవచ్చన్నారు. ఆసక్తిగల పారిశ్రామికవేత్తలు ఆన్లైన్‌లో https://www.kviconline. gov.in/pmegpeportal/pmegphome/index. jsp దరఖాస్తును జిల్లా పరిశ్రమల కేంద్రానికి అందజేయాలని తెలిపారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు : సర్పంచ్

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : మండలంలోని అనిగండ్లపాడు గ్రామంలో నూతనంగా 40 పెన్షన్లు జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను ఆదేశాల మేరకు శుక్రవారం సర్పంచ్ బి. జ్యోతి బ్రాహ్మం 40 మందికి పెన్షన్లు ఇచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఈ గ్రామనికి గాని రాష్ట్రంలో ఎక్కడ కూడా ఈ విదంగా ఇన్ని వేల పెన్షన్లు ఇచ్చిన నాయకుడు ఎవరు లేరు ప్రజల్లో తిరిగి ప్రజా సమస్యలు అన్నాడు తెలుసుకొన్న జగనన్న ఈనాడు అర్హులు అయినా ప్రతి ఒకరికి పెన్షన్ నుంచి సంక్షేమ పథకాలు అన్ని కూడా అందే విదంగా కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బి.జ్యోతి బ్రాహ్మం , సోసైటీ అధ్యక్షులు పిడికిటి కోటేశ్వరరావు ,నియోజకవర్గ ఏ ఎల్ ఓ ఈటూరి వెంకట్ ,గ్రామ వై సీ పి నాయకులు కొత్తపల్లి పెంటయ్య. ఎస్ సీ సెల్ నాయకులు దోసపాటి దానయ్య, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి సంగీత సన్మాన ఉత్సవాలు



విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : సంగీత సాహిత్య కళానిధి, ఉత్తమ వాగ్గేయకార పురస్కార స్వీకర్త, ఆకాశవాణి విజయవాడ కేంద్రం విశ్రాంత నిలయ విద్వాంసులు నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యుల వారి శతజయంతి సంగీత సమ్మాన ఉత్సవాల ను కృష్ణమాచార్య కళాపీఠం ఈనెల 16 నుంచి 20వ తేదీ వరకు శ్రీశివరామకృష్ణక్షేత్ర ప్రాంగణంలోని కళావేదికపై నిర్వహిస్తున్నట్లు కళాపీఠం కార్యదర్శి ఎస్ సిహెచ్ బుచ్చయాచార్యులు తెలిపారు. రామకోటి క్షేత్ర ప్రాంగణంలోని కళావేదికపై ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐదు రోజులపాటు కృష్ణమాచార్యుల శిష్య ప్రశిష్యులు రాష్ట్ర రాష్ట్రేతర ప్రాంతాల నుంచి దాదాపు 150 మంది విచ్చేసి సంగీత కచేరీలు చేస్తారని తెలిపారు. ప్రతిరోజు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 వరకు తిరిగి ఐదు నుంచి రాత్రి 9:30 వరకు సంగీత కచేరీలు జరుగుతాయని తెలిపారు. కళాపీఠం ఉపాధ్యక్షుడు టికెవి రామానుజాచార్యులు, కోశాధికారి ఎస్ సి హెచ్ శ్రీరామ చక్రవర్తి, పోపూరి గౌరీనాథ్, సివిపి శాస్త్రి తదితరులు పాల్గొన్నారు. ఉత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరించారు చేశారు.

విస్సన్నపేట పంచాయతీ ఈవోగా మురళి

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట పంచాయతీ కార్యనిర్వహణాధికారిగా తెల్లదేవరపల్లి పంచాయతీ కార్యదర్శి బి.మురళికి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆయన శుక్రవారం ఇక్కడ విధులు చేపట్టారు.

ఇప్పటివరకు పనిచేసిన బిఎస్ఎస్. శ్రీనివాస్ పదోన్నతిపై తూర్పుగోదావరి జిల్లా గోపాలపురంకు బదిలీ అయ్యారు. పూర్తిస్థాయి ఈవో ఇక్కడకు వచ్చే వరకు మురళి ఈ బాధ్యతలు నిర్వర్తించనున్నట్లు అధికారులు వెల్లడించారు.

RELIANCE Asset Reconstruction
రిలయన్స్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
రిలయన్స్ గ్రూప్ 11వ అంతస్తు, నార్త్ సైడ్, ఆర్-టెక్ పార్క్,
వే హైవే గోరేగామ్ (ఈస్ట్) ఎదురుగా, ముంబయి-400063.

స్వాధీనతా ప్రకటన
(రూల్-8(1) చూడండి) (స్థిరాస్తి)

[illegible] తేది 28.03.2019 [illegible] (RARC 059 (RHDFC HL) [illegible] 07.09.2022 [illegible] రూ.12,96,581.50/- [illegible] 07.09.2022 [illegible]

[illegible] 11 సెప్టెంబర్, 2023న స్వాధీనంలోకి తీసుకున్నారు.

[illegible] రూ.12,96,581.50/- [illegible] 07.09.2022 [illegible]

ఆస్తి యొక్క షెడ్యూలు: [illegible] ఆర్.ఎస్.నెం.75/6, [illegible] డోర్ నెం.7-89, ప్రసాదంపాడు గ్రామం, [illegible] ఆంధ్రప్రదేశ్-521108 [illegible] 387.0చ.గ.లు లేదా 323.58 చ.మీ.ల [illegible] 730.0 [illegible] 100.00 [illegible] 30.0 [illegible] 27.0చ.గ.లు లేదా 22.57చ.మీ. [illegible] 387.0చ.గ.లు లేదా 323.58చ.మీ.ల [illegible]

ప్రదేశం: విజయవాడ
తేది: 11-09-2023

అధీకృత అధికారి,
రిలయన్స్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్